కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

ఆశ కార్యకర్తల జీవితాలతో ఆడుకోవద్దు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

కలెక్టరేట్, జూన్ 13 : ఆరోగ్య కార్యకర్తలుగా పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆశ కార్యకర్తలపై ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సీఐటీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ, ఆశ కార్యకర్తలకు నష్టం కలిగించేలాఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, రూ.18 వేల ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని, పని భారం తగ్గించి జాబ్‌చాట్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించి హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. కరోనా మహమ్మారి కాలంలోనూ ఆశ కార్యకర్తలు కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరీక్షల నిర్వహణ ఆలోచనను విరమించుకోవాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు ఆశా వర్కర్ల వద్దకు వచ్చి జిల్లాలో స్థానికంగా తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, మిగతా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా నాయకులు ఎలిగేటి రాజశేఖర్, అన్నల్‌దాస్ గణేశ్, గురజాల శ్రీధర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జయశీల, అధ్యక్షురాలు భారతి, కస్తూరి, తదితరులున్నారు.

కుక్కల దాడిలో రెండు దుప్పిల మృతి

వీర్నపల్లి, జూన్ 13: నీటి కోసం వచ్చిన రెండు దుప్పిలు కుక్కల దాడిలో గాయపడి, మృతి చెందాయి. గురువారం తెల్లవారుజామున మండలంలోని కంచర్ల గ్రామ శివారులోని అటవీ ప్రాంతం నుంచి పోతరాయిని చెరువులో నీరు తాగడానికి వచ్చిన రెండు దుప్పిలు కుక్కల దాడిలో గాయపడ్డాయి. ప్రకృతి వనం వద్ద గాయపడి ఉన్న దుప్పిలను తెల్లవారుజామున అటుగా వాకింగ్‌కు వచ్చిన గ్రామస్తులు గమనించి, అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. ఎఫ్ఎస్‌వో పద్మలత సంఘటన స్థలానికి చేరుకొని పశుసంవర్ధక శాఖాధికారులతో గాయపడ్డ దుప్పిలకు చికిత్స అందించినా, ప్రాణాలు దక్కలేదు. మరణించిన దుప్పిల కళేబరాలను పశుసంవర్ధక సిబ్బందితో పంచనామా నిర్వహించి ఖననం చేశారు.

దుప్పిల కళేబరాలు

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జాబ్ మేళాకు విశేష స్పందన
- సుమారు 8 వేల మంది హాజరు
- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జూన్ 13: యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కల్యాణలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60కిపైగా కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహణకు కృషి చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్‌శాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేళాకు సుమారు 8వేలకు పైగా నిరుద్యోగ యువత ఆన్‌లైన్‌లో అప్లై చేసుకొని తరలివచ్చారు. ఇటీవల గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించినట్లు, త్వరలోనే మెగా డీఎస్సీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర దేశాల్లో ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, దుబాయ్ ప్రతినిధులను పిలిపించి అక్కడి కంపెనీలకు ఉపయోగపడేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తామని వివరించారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, యువత తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాల్లో రాణించాలని సూచించారు. యువత సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఇంటర్వ్యూల ద్వారా 1,746 మందికి నియామక పత్రాలిచ్చామని తెలిపారు. విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ ఖాళీగా ఉండవద్దన్నారు. వచ్చిన ఉద్యోగాల్లో రాణించి ప్రతిభ కనబరచాలని సూచించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగేంద్రచారి, మురళీకృష్ణ, సీఐలు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచి సీఐ అనిల్‌కుమార్, ఆర్ఐలు,సిబ్బంది ఉన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మెగా జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులు

ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, జూన్ 13: ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం అమలుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేయడం కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థ ప్రక్షాళనపై దృష్టి సారించాలన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించి క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు తనిఖీలు చేసి పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాంలు, షూలు విక్రయిస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు మట్టె శ్రీనివాస్, ఒగ్గు అరవింద్, రుద్రవేణి సుదీప్, కోడం వెంకటేశ్, రాపెల్లి భాను, ఎస్డీ. అసీమ్, నరేశ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్, పక్కన నాయకులు

మోడల్ స్కూల్‌లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, జూన్ 13: తంగళ్లపల్లి మండలం మండేపల్లి శివారులోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయ ఖాళీ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ రమేశ్ తెలిపారు. వీటిలో పీజీటీ-తెలుగు-1, (ఎంఏ తెలుగు, బీఈడీ అర్హత ఉండాలి) పీజీటీ-ఇంగ్లీష్ (ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ ఉండాలి) పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్స్‌తోపాటు జత జిరాక్స్‌తో ఈనెల 19న స్కూల్‌లో హాజరు కావాలని కోరారు.

శ్మశాన వాటికలో నీటి వసతి కల్పించండి

వేములవాడ, జూన్ 13: వేములవాడ పట్టణ శ్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించడానికి వచ్చిన ప్రజలు సరైన నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకొని ప్రజలు వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పేదలు ఇబ్బందిని గుర్తించి తక్షణమే బోర్ మంజూరు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

గంభీరావుపేట, జూన్ 13: మండలంలోని గోరంటాల సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలను గురువారం నిర్వహించారు. ఆలయ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకుడు కొండూరి గాంధీ, జడ్పీటీసీ విజయ, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఎంపీటీసీ అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అంజిరెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, నర్సాగౌడ్, సాయికృష్ణ, తిరుపతిరెడ్డి, భూమరాజం భక్తులున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

వేములవాడ రూరల్, జూన్ 13: వేములవాడ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన జవ్వాజి ఎల్లయ్య (51) గురువారం ఉదయం వాకింగ్ చేస్తుండగా గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి వచ్చి ఢీకొనడంతో ఎల్లయ్యకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఎల్లయ్యను సిరిసిల్ల దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎల్లయ్యకు భార్య మణెవ్వ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ టౌన్ సీఐ వీర ప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతూ మరొకరు..

వీర్నపల్లి, జూన్13: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని లాల్‌సింగ్ తండాకు చెందిన వేముల రాజు (40) వ్యక్తిగత పనుల మీద శుక్రవారం సిరిసిల్లకు వెళ్లి కోనరావుపేట మీదుగా ఇంటికి వస్తున్నాడు. కోనరావుపేట శివారులో వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి మద్యం మత్తులో ఉన్న రాజు తన ద్విచక్ర వాహనాన్ని వెనుకకు తిప్పి వేగంగా వెళ్లి చెట్టుకు ఢీకొట్టాడు. సంఘటన స్థలానికి సమీపంలోనే ఉన్న పోలీసులు గాయపడ్డ రాజును 108లో సిరిసిల్ల జిల్లా దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమమై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రాజుకు భార్య శారద, కుమారుడు రాంచరణ్, కూతురు దీపిక ఉన్నారు.

సివిల్స్‌లో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జూన్ 13 : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూలు)-2025 కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్దన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు http://studycircle.cgg.gov. inలో లాగిన్ అయి ఈ నెల 13 నుంచి 30 వరకు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని వెల్లడించారు. ఆన్‌లైన్ అప్లికేషన్, సూచనలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు 628 1766534 నంబర్‌లో ఉదయం 10. 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని జనార్దన్ కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I JUBARTHI GANGARAJ, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI GANGARAJU W/o. JUMBARTHI LAXMINARAYANA.
NTK-319915

CHANGE OF NAME

★I JUBARTHI NARSAIAH, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI NARSAIAH W/o. JUMBARTHI LAXMAIAH.
NTK-319917

CHANGE OF NAME

★I JUBARTHI LAXMINARAYANA, R/o. 1-93, Pembatla, Jagtial, TG. Have changed my name as JUMBARTHI LAXMINARAYANA S/o. JUMBARTHI NARSAIAH.
NTK-319916

CHANGE OF NAME

★I MUSKU PAVANI @ KUNTA GANGALAXMI H.No. 8-26, GOLLAPALLY, JAGTIAL, TG Before Marriage KUNTA GANGALAXMI After Marriage changed my name as MUSKU PAVANI W/o. KARUNAKAR REDDY.
NTK-319914

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కార్యకర్త కుటుంబానికి చల్మెడ భరోసా

శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ రూరల్, జూన్ 13: వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండారి శ్రీనివాస్ సోదరుడు బండారి అంజయ్య (50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం సంకెపల్లి గ్రామానికి చేరుకొని అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. ఆయన వెంట జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్సీ రావు, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రావు, బూర బాబు, కనకరాజు, రాము గౌడ్, శ్రీధర్, అరుణ్, అంజి, బుచ్చిబాబు, పరశురాములు, మల్లేశం, తదితరులున్నారు.

చందుర్తిలో బేకరీ సీజ్

బేకరీని సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష

చందుర్తి జూన్ 13: గడువు ముగిసిన తినుబండరాలు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు చందుర్తి మండల కేంద్రంలోని రోస్ బేకరీలో గురువారం ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశామని అధికారులు తెలిపారు. గడువు తీరిన కూల్ డ్రింక్స్, ఫుడ్ కలర్స్‌ను గుర్తించి బేకరీని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే మిగతా కిరాణా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు.

ఘనంగా పెద్దమ్మకు బోనాలు

రుద్రంగిలో బోనాలతో వెళ్తున్న మహిళలు, ముదిరాజ్ సంఘం సభ్యులు

రుద్రంగి, జూన్ 13 : మండల కేంద్రంలోని పడమటివాడ ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ జాతరలో భాగంగా గురువారం బోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలో మహిళలు ఇంటింటా బోనాలతో ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి, పంటలతో ప్రజలు సంతోషాలతో ఉండాలని కోరుతూ పెద్దమ్మకు నైవేద్యం, ఒడిబియ్యం సమర్పించినట్లు తెలిపారు.

గుండెపోటుతో కూలీ మృతి

ఇల్లంతకుం ట, జూన్ 13 : మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన కూలీ చెక్కిళ్ల శ్రీనివాస్ (45) గురువారం మానేరు వాగులో గుండె పోటుకు గురై మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. ఉదయం మానేరు వాగులో ట్రాక్టర్‌లో ఇసుక పోయడానికి వెళ్లి అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించాడని తెలిపారు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

తెలంగాణ చౌక్: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

ఎల్లారెడ్డిపేట: అల్మాస్‌పూర్‌లో పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఉపాధ్యాయులు

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

- జడ్పీ చైర్‌పర్సన్ అరుణ
- పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పంపిణీ

తెలంగాణ చౌక్, జూన్ 13: విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫాం, పాఠ్యపుస్తకాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళతో కలిసి పంపిణీ చేసి, మాట్లాడారు. విద్యార్థులు పూర్తిగా చదువులపై శ్రద్ధ వహిస్తూ ఉన్నతస్థానానికి చేరుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అత్యాధునిక మౌలిక సదుపాయాలకు రూపకల్పన చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఈవో రమేశ్‌కుమార్, ఎంఈవో దూస రఘుపతి, హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

సిరిసిల్ల రూరల్, జూన్ 13 : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాంను కౌన్సిలర్ చెన్నమనేని కీర్తి అందజేశారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. పిల్లలందరూ పాఠశాలకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, చెన్నమనేని కమలాకర్‌రావు, ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, విజయ్‌కుమార్, వాణిశ్రీ, కల్పన, గణేశ్, ప్రమీల, మహేశ్, సుధ, బాలరాజుగౌడ్, విద్యార్థులున్నారు.

ఎల్లారెడ్డిపేట, జూన్ 13 : సర్కారు బడుల్లో అందుతున్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పిల్లి రేణుక అన్నారు. గురువారం అల్మాస్‌పూర్‌లో నూతన పుస్తకాలు, యూనిఫాంలను విద్యార్థులకు పంపిణీ చేశారు. పలు పాఠశాల్లో నూతన అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగింది. సర్కారు బడుల్లో సౌకర్యాలపై బడి బాట నిర్వహించారు. ఇక్కడ హెచ్ఎం కుమారస్వామి, తదితరులున్నారు.

వేములవాడ రూరల్, జూన్ 13: విద్యార్థులు అందివసున్న అవకాశాలను అందిపుచ్చుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వేములవాడ జడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. గురువారం అనుపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పుస్తాకాలను ఆయన అందజేసి, మాట్లాడారు. చదువుతోనే మన భవిష్యత్తు ఆధారిపడి ఉంటుందని గుర్తించి ఉన్నతంగా ఎదగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం విఠల్, మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులున్నారు.

ఇల్లంతకుంట, జూన్ 13 : మండలంలోని గాలిపెల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశామని ఎస్ఎంసీ చైర్మన్ ఎండ్ర ప్రమోద తెలిపారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలతోపాటు ఒక జత యూనిఫాం అందజేశామన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

వేములవాడ రూరల్ : అనుపురుం పాఠశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు అందిస్తున్న జడ్పీటీసీ రవి

ఇల్లంతకుంట : గాలిపెల్లి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న ఎస్ఎంసీ చైర్మన్ ప్రమోద

కుటుంబ సర్వే పూర్తి చేయాలి

చందుర్తి, జూన్ 13: గ్రామాల్లో కుటుంబ సర్వేను వంద శాతం పూర్తి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో ఎల్లయ్య గౌడ్ అన్నారు. మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో గురువారం చందుర్తి మండలంలోని అంగన్వాడీ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీపీవో ఎల్లయ్య మాట్లాడుతూ, అంగన్వాడీ ఉపాధ్యాయులు తమ పరిధిలో కుటుంబ సర్వేను వంద వాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన ప్రతి రిపోర్టును ఆన్‌లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఇక్కడ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ రాజకుమార్, ఉపాధ్యాయులున్నారు.

అమ్మ, ఆదర్శ పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

కోనరావుపేట, జూన్ 13: అమ్మ, ఆదర్శ పాఠశాలల్లో పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం మండలంలోని ధర్మారం, కొలనూర్ గ్రామాల్లో పర్యటించా రు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంతోపాటు విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించడంతోపాటు పనుల నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పనులపై ఆరా తీశారు. అధికారులు పర్యవేక్షణ తీరును పరిశీలించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ గౌతమి, జడ్పీసీఈవో ఉమారాణి, డీఈవో రమేశ్, ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళఉన్నారు.

కోనరావుపేట : ధర్మారంలో మిషన్ భగీరథపై అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ జయంతి